# యాకోబు పత్రిక చదువుట

## Reading James

లక్ష్యము: ఈ పుస్తకములో మొదటి భాగములోని పాఠాలు "ది ఎపిస్టల్ ఆఫ్ జేమ్స్" (యాకోబు వ్రాసిన పత్రిక) అను శీర్షిక క్రింద ఉన్నవి. ఈ పత్రిక ద్వారా దేవుడు మనతో మాట్లాడుట వినుట కొరకు ఈ పాఠాలు విస్తరించబడినవి. ప్రతి విద్యార్థి యాకోబు పత్రికను అసలు గ్రహీతలు చదివినట్లు చదవాలనేది లక్ష్యము. ఈ పాఠాలు వ్యాఖ్యానములు (commentaries) కావు; అయినప్పటికి, ప్రతి ఆలోచనకు, లేక ప్రతి వాక్యభాగమునకు సందర్భమును సూచించుటకు వివరణలు ఇవ్వబడినవి. సమూహ ముగా కలసి బైబిలు చదువుటకు వర్క్‌షీట్ రూపములో ఈ పాఠములు ఇవ్వబడినవి.

**A.** పత్రికను చదివి అర్థము చెప్పుటకు బైబిలు సంబంధ సూత్రములు: బైబిలు ఇతర భాషలలో సంస్కృతిలో వ్రాయబడినది గనుక ప్రతి బైబిలు విద్యార్థి అర్థము చెప్పువాడవుతాడు. యాకోబు పత్రికను మనము వ్యాఖ్యానించు పద్ధతిలో, మనం చారిత్రక మరియు సాహిత్య విశ్లేషణ చేస్తాము. (వ్యాఖ్యానము (exegesis) అనగా, క్రొత్త నిబంధనలో పత్రికలాంటి సాహిత్య పరిమాణమును అర్థము చేసికొనుటకు, సమర్పించుకొనిన క్రమశిక్షణ). అసలు గ్రహీతలకు గ్రంథకర్త ఇచ్చిన దైవిక ఆజ్ఞలు క్రైస్తవులు అర్థం చేసికొని వాటి ఆధీనంలో ఉండాలి. అర్థ ప్రకాశము (hermeneutics) అనగా బైబిలు విద్యార్థులు, ఇప్పుడు ఇక్కడ బైబిలు-సంబంధ సాహిత్యానికి అర్థ తాత్పర్యం చెప్పుటకు సంబంధించిన విద్య. దేవుని వాక్యము మనకు సాహిత్య రూపములో ఇవ్వబడినది, సాహిత్యములోనే ఇవ్వబడినది. దేవుడు బైబిలులో చెప్పని విషయాలను చెప్పసామర్థ్యముగల లేక "దైవావేశపూరితులైన" స్త్రీలు గాని, పురుషులు గాని ఇప్పుడు లేరు (గలతీ. 1:6-9).

కాబట్టి, క్రైస్తవులు వ్యాఖ్యానమునకు లోబడి లేఖనముల యొక్క అర్థమును నిర్ణయించవలెను. మనం మన చారిత్రక మరియు సాహిత్య విశ్లేషణ చేస్తుండగా, యాకోబు మరియు ఇతర పత్రికలు చదువుటకు బైబిలు సంబంధ వివరణ యొక్క మరి రెండు సూత్రములను అన్వయించవలెను. మొదటిది, గ్రంథకర్త యొక్క ఆలోచనా సరళిని లేక ఆయన రచనా శైలిని మనం అనుసరించవలెను. గ్రంథకర్త, పత్రికలు వ్రాయు నిర్దిష్ట పద్ధతిని అనుసరించలేదు గనుక యాకోబు పత్రిక చదువుట సవాలుతో కూడుకొన్న పని (పత్రిక రచనలో ఆరు భాగాలు ఉంటాయి: ఎవరు వ్రాశారు (గ్రంథకర్త), 2. ఎవరికి వ్రాశారు (గ్రహీతలు), 3. శుభములు, 4. ప్రార్థన, 5. ముఖ్య భాగము (the body), 6. సాధారణ ముగింపు; బైబిలులో పత్రికలు ఎక్కువగా ఈ పద్ధతిలో వ్రాయబడ్డాయి). మొదటి శతాబ్దపు పత్రికా రచనల పద్ధతిలో ఈయన మొదటి మూడు ప్రామాణిక భాగములతో ప్రారంభించినాడు. మొదట గ్రంథకర్తను గుర్తించినాడు, రెండవది, గ్రహీతలను గుర్తించినాడు. మూడవ ప్రామాణిక భాగము సాధారణ "శుభములు" కలిగిఉంది. పత్రికలో ఐదవ ప్రామాణిక భాగమైన "ముఖ్య విషయం" (body) లో భాగంగా పై మూడింటిని ఆలోచించవచ్చును. అపొస్తలుడైన పౌలు పత్రికలో నాలుగవ ప్రామాణిక భాగముగా ప్రార్థనను జొప్పించినాడు కాని యాకోబు ప్రార్థనను సూచించలేదు. లాంచన ముగింపుగా అతడు ఆరవ ప్రామాణిక భాగమును ఉపయోగించినట్లయితే, అతని ముగింపు వాక్యము ఎక్కడ ప్రారంభించినాడో నిర్ణయించటం కష్టం కావచ్చును.

ఉదాహరణకు, యాకోబు 1:26, 27 తగిన ముగింపు అయివుంటే, అతడు తరు వాత పత్రికంతటిలో వివరంగా సంభాషించిన అనేక సంగతుల ఉపోద్ఘాతపు ముగింపు ఇదే అవుతుంది. యాకోబు 1:1 లేకపోయినట్లయితే, ఈ ప్రతి పత్రికలా అర్థమయి ఉండేదికాదు. ఇది ఒక ప్రత్యేక సంగతిని సంబోధిస్తూ, వ్యక్తిగత పత్రికగా ఉండాలని వ్రాసిన పత్రిక కాదు. మొదటి అధ్యాయములో యాకోబు అనేక సంగతులను స్పృశించినాడు. ఈ విషయాలన్ని అర్థం చేసికొనుటే, మన చారిత్రక విశ్లేషణ పనిఅవుతుంది. ఈ పత్రిక వ్రాయబడిన సమయములో, సంఘములన్నింటిలో ఈ విషయాలు సాధారణ బలహీనతలుగా ఉండి ఉండవచ్చును.

విస్తృతార్థములో చెప్పవలెనంటే, అవన్నీ క్రైస్తవులందరూ ఎదుర్కొనుటకు ఎదురు చూడబడు ఆత్మీయ ఎదుగుదలకు సంబంధించిన విషయములై ఉంటాయి. సాహిత్య విశ్లేషణ చేయకముందు, చారిత్రక విశ్లేషణలో ఆ విషయాలు మనం అర్థం చేసికొనవలెను. మన సాహిత్య విశ్లేషణలో ఈ విషయాలపై మననం చేస్తూ ఉండగా, వీటికి యాకోబు యొక్క దైవ ప్రేరిత జవాబులను సమకూర్చుకొందాము. మన సొంత ఆత్మీయ ఎదుగుదలలో ఈ సూత్రాలు పనిచేస్తాయి. దేవుడు క్రొత్త నిబంధనలో ఇచ్చిన జీవనియమములను అర్థం చేసికొనవలెనని క్రైస్తవులు కోరు కొనవలెను. ఈ నియమాలు యాకోబు పత్రికలోను మరియు ఇతర క్రొత్తనిబంధన పుస్తకాలలోను పొందుపరచబడినవి. జీవనియమములను మన ఆత్మలకు అన్వయించు కొన్నప్పుడు క్రైస్తవుల జీవితాలకు యేసుక్రీస్తు ప్రభువు అవుతాడు. రెండవది, మన విశ్లేషణ పని జరుగుతూ ఉండగా మనం లోతుగా సంబంధం కలిగి ఉండవలసిన సూత్రం ఇది! గ్రహీతలకు ఏమి తెలుసో, క్రైస్తవులకు అది తెలసియుండాలి. యాకోబు కేవలం ఆత్మీయ ఎదుగుదలను గురించి బోధిస్తూ కొన్ని బోధ (doctrine) విషయాలను సూచిస్తున్నాడు. దీని అర్థం, గ్రహీతలకు ఈ బోధలు (doctrines) తెలుసని అతడు నమ్ముతున్నాడు. వారికి తెలిసినది మనకు తెలియక పోయినట్లయితే, మనము గ్రంథకర్త శైలిని అనుసరించుట కొరకు ఇతర బైబిలు పుస్తకాల

నుండి ఈ బోధను పున:పరిశీలన చేయాలి. ఉదాహరణకు యాకోబు, "అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి..."యాకోబు 1:25 అంటున్నాడు. ఈ నియమాన్ని గూర్చి క్రియా పూర్వకమైన అవగాహన మనకు లేనట్లయితే, అతని అన్వయింపు మనము అర్థము చేసికొనలేము. గ్రహీతలకు ఏమి తెలుసో, అది మనం తెలిసికొనుటకు, మనం హోమ్‌వర్క్ చేయవలెను. యాకోబు లోకస్తులకో, లేక "క్రీస్తునందు పసిపిల్లలకో" వ్రాయటం లేదు. అతను క్రీస్తు శరీరములో పని చేస్తున్న క్రైస్తవులకు వ్రాస్తున్నాడు. వారు వెలిగింపబడినవారు (హెబ్రీ. 10:32; 1 యోహాను 2:20). అవగాహన పెంపొందించుకొనుటకు క్రీస్తునందలి విశ్వాస పరీక్ష అభ్యాసములకు తగినంత పరిపక్వత చెందినవారు.

**B.** క్రిందవ్వబడినవి యాకోబు తెలిసికొనిన, సంఘములు ఎదుర్కొంటున్నా కొన్ని సాధారణ విషయములు. ఈ పత్రిక యాకోబు ఎందుకు వ్రాశాడో ప్రధాన కారణం లేక కారణాలను మనం తెలిసికొనవలసిన అవసరం ఉంది.

1. క్రైస్తవ విశ్వాసమును పరీక్షించుటకు దేవుని శిక్షణ. యాకోబు 1:2-4,12; 2:20-23.
2. ఓర్పు దాని క్రియ. 1:2-4, 19, 20; 5:7-11.
3. జ్ఞానము కొరకు సంఘాల ఆధారం. 1:5-8; 3:13-18.
4. ఫలవంతమైన ప్రార్థన. 1:5-8; 4:8; 5:13-16.
5. దేవుని సృష్టిలో ప్రథమ ఫలాలు, సంఘము. 1:18. సంఘము పరిపక్వత కలిగిన జనులు, వారు యేసును ప్రభువుగా ఒప్పుకొనువారు: "మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామము." 2:7.
    ఎ. సంఘ సహవాసం మరియు ఒకరిపట్ల ఒకరు జాగ్రత్త కలిగియుండుట. 1:27; 2:14-17; 4:11; 5:13-20.
    బి. సంఘములో సాంఘిక అంతస్తులు పాటించకూడదు. 1:9-11; 2:1-11.
    సి. ధనవంతులు & గర్విష్టులు. 4:13-5:6.
6. పుట్టుకలు వాటి ఆధారాలు
    ఎ. క్రైస్తవులు. 1:16-18.
    బి. పాపము. 1:13-15. ఫలితము: మరణము - "ఆత్మకు సమస్య" 3:3-16; 4:1-10.
7. క్రైస్తవులు, వారి విశ్వాసము "సంపూర్ణమైనప్పుడు," దేవునిచేత "నీతిమంతులుగా తీర్చబడతారు" (2:21-22). ఈ బోధ మన బలహీనతల వలన కలుగు దోషారోపణ నుండి విశ్వాసులైన క్రైస్తవులు స్వతంత్రులవుటకు అనుమతిస్తుంది. మన ప్రవర్తనలో దేవుని నీతిని పుట్టించని వ్యక్తిత్వ లక్షణాలను మనం జయిస్తూ ఉండగా, ఈ కృప దేవునితో సమాధానకరమైన సంబంధాన్ని అందిస్తుంది. 1:19-27; 2:14-26.
8. బోధకులు/నాయకులు. 3:1, 13; 5:14.
9. సంభాషణ (నాలుక). 1:9, 26; 2:12, 13; 3:2-12.
10. దురాశ × సహజ అవసరతలు. 4:1-3.
11. క్రైస్తవులను దేవుడు తీర్పుతీర్చుట. 2:12, 13; 3:1.
12. ఇతరుల ఉద్దేశాలను తీర్పుతీర్చుట పాపము. 4:11, 12.

**C.** గ్రహీతలయొక్క తర్క శక్తిని పురికొల్పుటకు అలంకార రూపములో కొన్ని ప్రశ్నలు యాకోబు ద్వారా ప్రస్తావించబడినవి. క్రిందివ్వబడిన జాబితాలో దయచేసి వాటి సంబంధాన్ని గమనించండి:

1. "ఈ లోక విషయములో దరిద్రులైన వారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానము చేసిన రాజ్యమునకు వారసులుగాను ఉండుటకు దేవుడేర్పరచుకొనలేదా?" 2:5.
2. "మిమ్మును న్యాయసభలకు ఈడ్చువారు వీరే (ధనవంతులు) గదా?" 2:6.
3. "మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును దూషించువారు వీరే గదా?" 2:7.
4. "క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షించగలదా?" 2:14.
5. "వ్యర్థుడా, క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలిసికొనగోరుచు న్నావా?" 2:20. ఉదా: అబ్రాహాము వ. 21; రాహాబు వ. 25.
6. "నీటిబుగ్గలో ఒక్క జెల నుండియే తియ్యని నీరును చెడు నీరును ఊరునా?" 3:11.
7. "అంజూరపు చెట్టున ఒలీవ పండ్లయినను ద్రాక్ష తీగెను అంజూరపు పండ్లయినను కాయునా?" 3:12.
8. "మీలో జ్ఞానవివేకములు గలవాడెవడు?" 3:13.
9. "మీలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛల నుండియే గదా?" 4:1.
10. "ఈ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా?" 4:5.

11. "ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా అపేక్షించునా అను లేఖనము చెప్పునది వ్యర్థమని అనుకొనుచున్నారా." 4:5.
12. "పరునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు?" 4:12.
13. "మీ జీవమేపాటిది?" 4:14.
14. "మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా?" ఎవనికైనా సంతోషము కలిగెనా?" "మీలో ఎవడైనను రోగియై యున్నాడా?" 5:13-16.

**D.** గ్రహీతలు అర్థం చేసికొనినారని యాకోబు అనుకొన్న మరియు అతని ద్వారా సూచించబడిన బోధలు (doctrines):

1. దైవత్వము. 1:1; 5:4.
   - ఎ. మన తండ్రియైన దేవుడు. 1:17, 27; 3:9.
   - బి. ప్రభువైన యేసుక్రీస్తు. 2:1.
   - సి. పరిశుద్ధాత్మ. 4:5. యాకోబు మానవ ఆత్మల గురించి మాట్లాడి యుండవచ్చును; అయినప్పటికి, మనం లోకంతో స్నేహం చేసినట్లయితే, క్రైస్తవులమైన మనలో నివసించి, మనతో సహవాసము కలిగిన పరిశుద్ధాత్మ మత్సరపడతాడు అని సందర్భం సూచిస్తుంది.
2. సాతాను మరియు దయ్యములు. 2:19; 3:15; 4:7.
3. మానవ జాతంతా దేవుని స్వరూపములో సృజింపబడినది. 3:9. దేవుని సృష్టిలో క్రైస్తవులు "ప్రథమఫలాలు" 1:18.
4. క్రొత్త జన్మ. 1:18.
5. క్రొత్త నిబంధన. 1:21. చూడు హెబ్రీ. 8:10-12.
6. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట. 2:23-25.
7. జీవనియమము. 1:25; 2:8, 12.
8. పాప మరణముల నియమము. 1:13-15; 5:20.
9. నాయకులు సంఘమును నడిపించుట. 5:14.
10. సంఘ కుటుంబములో తప్పిపోయిన వ్యక్తిని పునరుద్ధరించుట. 5:19, 20.
11. పునరుత్థానము మరియు తీర్పు. 2:12, 13; 3:1; 4:12; 5:7-9.
12. దేవుని ప్రేమించువారి కొరకు స్వాస్థ్యము భద్రపరచబడినది.
    - ఎ. జీవ కిరీటము. 1:12.
    - బి. దేవుని రాజ్యము. 2:5.